
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం । 11 । ఏప్రిల్ । 2024 । పేజీలు : 8



## భద్రకాళి మాతకు లక్ష పుష్పార్చన

కొనసాగుతున్న శ్రీ భద్రకాళీ వసంత నవరాత్ర మహోత్సవాలు

రెండో రోజు లక్ష మల్లెపూలతో అర్చన





# రాజపూజ్యం ఎవరికో!

ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు

అనంతరం స్థానిక సంస్థలు, సర్పంచ్ ఎన్నికలు

ఎవరికి తీపి ఎవరికి చేదు?

అదృష్టాన్ని పరీక్షించుకోనున్న నాయకులు

క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణంలో

లెక్కలు వేసుకుంటున్న నేతలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణంలో పాల్గొన్న రాజకీయ నాయకులు లెక్కలు వేసుకుంటున్నారు. క్రోధి సంవత్సరంలో లోక్ సభ ఎన్నికలతో పాటు సర్పంచుల ఎన్నికలు, స్థానిక సంస్థలు, సహకార తదితర ఎన్నికలు వచ్చే అవకాశాలు మెండిగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీల నేతలు, నాయకులు పంచాంగ శ్రవణంలో పాల్గొనడమే కాకుండా మిగతా 2లో..

## అనితర సాధ్యమైన వ్యాధులను హోమియోతో నయం చేయవచ్చు

మంత్రి సీతక్క




ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్): వ్యాధి మూలాన్ని గుర్తించేది హోమియోపతి వైద్యమని, సూక్ష్మమైన హోమియోపతి గుళికల తో అనితర సాధ్యమైన వ్యాధులు నయం చేయవచ్చునని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క మిగతా 2లో..

## మాహే... రంజాన్...!

దర్శనమిచ్చిన నెలవంక


30 రోజుల కఠోర ఉపవాస దీక్షలను విరమించుకున్న ముస్లింలు

నేడు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు

ఇస్లాం సంప్రదాయ లోగిళ్ళలో వెల్లివిరిసిన ఆనందం

ప్రార్థనలకు ముస్తాబైన ఈద్గాలు, మసీదులు

7 లో





కేసముద్రం జాతీయ వ్యవసాయ మార్కెట్లో

## తగ్గిన మిర్చి ధర

ఆగ్రహం వ్యక్తం చేసిన అన్నదాత

మార్కెట్ కార్యాలయం ముందు రైతుల ధర్నా

మార్కెట్ అధికారులతో వాగ్వాదం

సిండికేట్‌గా మారిన వ్యాపారులు..?

మార్కెట్ అధికారులు, వ్యాపారులు కుమ్మక్కయ్యారని ఆరోపణ

2 లో

# రాజపూజ్యం ఎవరికో!




## అనితర సాధ్యమైన వ్యాధులను హోమియోతో నయం చేయవచ్చు

మొదటి పేజీ తరువాయి..

అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలో హోమియోపతి వైద్య ప్రదాత డాక్టర్ శామ్యూల్ హానిమన్ 269 వ జయంతి, ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ దీర్ఘకాల వ్యాధులను, ఇతర పలు రకాల వ్యాధులను హోమియోపతి మందుల ద్వారా అతి తక్కువ ఖర్చుతో నయం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. చిన్నపాటి గుళికలే పెద్ద పెద్ద వ్యాధులను నయం చేయడంతో పాటు కొన్ని రకాల వ్యాధులు సోకకుండా ముందస్తుగా వేసుకునే మందులు హోమియోలో ఉన్నాయని అన్నారు. హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 158 దేశాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో హోమియోపతి విద్యను అభ్యసిస్తున్నారని, భారతదేశంలో సుమారు 150 వైద్య కళాశాలలు, 40 పీజీ వైద్య కళాశాలలు ఉండటమే కాకుండా, సుమారు మూడు లక్షల మంది సుశిక్షితులైన హోమియోపతి వైద్యులు భారతదేశంలో హోమియోపతి వైద్య సేవలు అందిస్తున్నారని, ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు ప్రస్తుత వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా గుళికలు వేశారు. ఉచితంగా హోమియోపతి మందులను, పేదలకు టీషరట్స్ ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ములుగు హోమియోపతి వైద్యులు గుర్రపు శ్రీధర్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర నాయకులు కొండ బత్తుల ఈశ్వర్ కుమార్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, సుంకర సంపత్ కుమార్, బేతి సతీష్, యాకూభీ, రాజేందర్, సునీల్, భారతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకుందాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: నేటి యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం జరిగే అనర్థాలపై రూపోందిన వాల్ పోస్టర్ను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం అధికారులతో కల్సి అవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే రీతి రూపోందించిన ఈ వాల్పోస్టర్లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్తో ఈ అవగాహన పోస్టర్లను రూపోందించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గంజాయి మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. తద్వారా వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని. గంజాయి నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని. అధే విధంగా మత్తు పదార్థాల కట్టడి కోసం పోలీస్ అధికారులు మరింత శ్రమించించాల్సిన వుందని. గంజాయి రహిత కమిషనరేట్ మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో పరిపాలన అదనపు డిసిపి రవి, ట్రైనీ ఐ.పి.ఎస్ శుభం నాగ్, వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఏసిపి సైదులు, సిసిఆర్బి ఏసిపి డేవిడ్, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇన్స్పెక్టర్ సురేష్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్లు గణేష్,శ్రీధర్ రావు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

తమ రాశి ఫలాలు ఎలా ఉన్నాయని తమ రాశి ఫలాల ఆధారంగా అనుకూలతలు, వ్యతిరేకత, లాభ నష్టాలు, ఆదాయ వ్యయంతో పాటు రాజ్య పూజ్యం, అవమానం గురించి పండితులను అడిగి తెలుసుకున్నారు. మరి కొందరు తమ రాశుల కంటే తమ ప్రత్యర్థి రాశుల వివరాలను తెలుసుకున్నారు. అయితే ఈ ఏడాది రాజకీయ నాయకులకు కీలకమని చెప్పుకోవచ్చు. క్రోధి సంవత్సరంలో అనగా మే నెలలో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సంవత్సరంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు అనంతరం సహకార సంఘం ఎన్నికలు, సంవత్సరం చివరిలో మున్సిపల్ ఎన్నకలు జరిగే అవకాశాలు మెండిగా ఉన్నాయి. ఈ సంవత్సరంలో ఎన్నికలు జరిగే అవకాశాలు ఉండడంతో రాజకీయ నాయకులు తమ అదృష్టాన్ని ఎన్నికల్లో పరీక్షించుకోనున్నారు. ఈ మేరకు నాయకులు ఉగాది పండుగ ను పురస్కరించుకొని కొత్తగా వచ్చి పంచాంగంలో ప్రత్యేకంగా తమకు రాజయోగం ఏ మేరకు ఉందని, అనుకూలంగా ఉంటే సరే లేకపోతే దోష నివారణకు మార్గాలకు అన్వేషించుకుం టున్నారు. అదికాకుండా తమ పేరు మీద అనుకూలంగా లేకపోతే తమ భార్య , తమ కుటుంబీకుల పేర్ల మీద రాశి ఫలాలు తెలుసుకున్నారు. ఈ ఏడాది ఎన్నికల్లో తమ గెలుపు కు ఎలా ముందుకు వెళ్లాలని పండితులను అడిగి తెలుసుకోవ డమే కాకుం డా తమ వారితో చర్చించుకోవడాన్ని పలువురు అసక్తి గా ఆలకరించారు. పంచాంగ శ్రవణంలో పాల్గొన్న నేతలుతమ జాతక బలాలు ఎలా ఉంటా యని లెక్కలు వేసుకోవడమే కాకుండా ఎన్నికల బరిలో నిలచేందుకు దృష్టి సారిస్తున్నారు.

### రాజ్య పూజ్యం ఎవరికో...

లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని ఈ నెల 18 నుంచే నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఈ మేరకు వరంగల్, మహబూబబాద్ ఎంపి స్థానాల్లో ఎవరికి రాజపూజ్యం దక్కుతుందనే వ్యాఖ్యలు రాజకీయ పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు సరికొత్త చరిత్రను లిఖించాయి. రెండు సార్లు పరాభవాన్ని చవి చూసిన కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా బలం పుంజుకొని విజయ తీరాలను చేరుకుం ది. అధికారాన్ని కైవసం చేసుకుంది. ఈ ఊపుతోనే లోక్ సభ ఎన్నికలను అధిగమించాలని ఈ ఉగాది పండుగ తీపినే పంచుతుందని కాంగ్రెస్ పార్టీ వర్గాల ధీమా వ్యక్తం చేస్తున్నాయి. మరో ప్రధాన పార్టీ బిజేపి కూడా ఈ ఎన్నికల పైన ఎన్నో ఆశలు పెట్టుకుంది. బీఆర్ఎస్ మాజీ ఎంపి, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను పార్టీలోకి చేర్చుకోని మానుకోట, వరంగల్ బిజేపి ఎంపి అభ్యర్థులుగా ప్రకటించింది. బీఆర్ఎస్ మద్దతుదారులు, బిజేపి ఓట్ల బ్యాంకు తో తమ పార్టీ అభ్యర్థులు గెలువడం ఖాయమనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఇక పదేళ్ల పాటు అధికారం చెలాయించిన బీఆర్ఎస్ గత అసెంబ్లీ ఎన్నిక ల్లో ఓటమిని చవి చూసింది. ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే, మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, నేతలు, కార్యకర్తలు ఒక్కొక్క రుగా కాంగ్రెస్ పచ్చడి పుచ్చుకున్నారు. మిగిలిన వారు పచ్చడి తీసుకోవడానికి సిద్దంగా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమి నుంచి ఇంకా ఆ పార్టీ తేరుకొని , లేచి నిలబడకుండానే లోక్ సభ ఎన్నికలు ముంచుకొచ్చాయి. అయితే సిట్టింగ్ రెండు స్థానాలను బీఆర్ఎస్ యాథావిధిగా నిలబెట్టుకుంటుందా లేక కోల్పోతుందా అనేది కూడా అసక్తిని రేకెత్తిస్తోంది. బీఆర్ఎస్కు ఒక వైపు ముఖ్య నాయకులు పార్టీని వీడుతున్న గడ్డు కాలంలో లోక్ సభ ఎన్నికల్లో నూ చేదు అనుభవమే మిగలనుందా అనేది చూడాల్సిందేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దీంతో షడ్రచులలో ఏ పార్టీని ఏ రుచి వరించనుందనేది అసక్తి కరంగా మారింది.

# కేసముద్రం జాతీయ వ్యవసాయ మార్కెట్లో తగ్గిన మిర్చి ధర

## ఆందోళన విరమింపజేసిన మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఏఎస్ఐ మద్దెర్ల కృష్ణమూర్తి



కేసముద్రం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ (సూర్య): మిర్చి ధర తగ్గడంతో ఆగ్రహించిన అన్నదాతలు మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడంతో పాటు మార్కెట్ అధికారులతో వాగ్వాదానికి దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారిన సంఘటన కేసముద్రం జాతీయ వ్యవసాయ మార్కెట్ లో బుధవారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ఖమ్మం, వరంగల్ మార్కెట్లలో మిర్చి ధర ఎక్కువగా ఉండగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో తేజ మిర్చి ధర క్వింటాలకు గరిష్టంగా రూ.15568 పలుకగా కనిష్టంగా రూ.8811 పలికిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మార్కెట్ కు విక్రయానికి తెస్తే మార్కెట్ అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై తక్కువ ధరకే మిర్చి పంటను కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటు న్నారని ఆరోపించారు. మిర్చి కొనుగోలు చేసే వ్యాపారులు సిండికేట్ గా మారి తమ ఇష్టానుసారం మిర్చి పంటను కొనుగోలు చేస్తున్నారని, వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట వేసే అధికారులు కరువయ్యా రని పలువురు రైతులు ఆరోపించారు. ఇతర మార్కెట్లతో పోలిస్తే కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో బుధవారం మిర్చి ధర క్వింటాల్ కు రూ.5000 వరకు తగ్గిందని, కనీసం తమకు కూలీ సైతం గిట్టడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.కాగా విషయం తెలుసుకున్న మార్కెట్ డిఎంఒ వెంకట్ రెడ్డి,మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు,మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఏఎస్ఐ మద్దెర్ల కృష్ణమూర్తి సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి ఆందోళన విరమింప చేశారు.

ఈ సందర్భంగా డిఎంఒ వెంకట్ రెడ్డి సిఐ సర్వయ్య, ఏఎస్ఐ కృష్ణమూర్తి, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు సమక్షంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.నాణ్యత ప్రమాణాలు పాటించి విక్రయానికి తెచ్చిన మిర్చి పంటకు తక్కువ ధర పడినట్లయితే తిరిగి ధర విషయంలో పరిశీలించాలని, రైతులను ఇబ్బందికి గురి చేయవద్దని, ఆదుకోవాలని కోరడంతో వ్యాపారులు సమ్మతించి, నాణ్యత ఉన్నప్పటికీ తక్కువ ధర పలికిన మిర్చి పంటకు కొంత మొత్తం ఎక్కువ ధర చెల్లించి కొనుగోలు చేశారు. ఏది ఏమైనాప్పటికీ కేసముద్రం వ్యవసాయం మార్కెట్లో వ్యాపారులు సిండికేట్ గా మారి రైతులను అడ్డగోలుగా దోచుకుంటు న్నారని, ఈ విషయమై పట్టించుకునే నాధుడే కరువయ్యాడని సర్వత్రా విమర్శలు వినపడుతున్నాయి.

# నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషన్‌లలో
# మొక్కలు ఎండిపోకుండా చూడాలి



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్): నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషన్ లలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ కుమార్, ఏపిడి వెంకటనారాయణలతో కలసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఏపిఓ, ఈసి లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటేందుకు నర్సరీలలో మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతల వల్ల నర్సరీల్లో మొక్కలు చనిపోయే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని నర్సరీలలో జామ, అల్లనేరేడు, అలోవెరా వంటి మొక్కలను పెంచాలని అన్నారు. మొక్కలు పెంపకం పని ప్రదేశాలలో కార్మికులకు తాగునీరు, నిడ టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో అన్ని మండలాల్లో ఎక్కువ పని దినాలు కల్పించే విధంగా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులకు లేబర్ పేమెంట్, మెటీరియల్ పేమెంట్ వారంలోగా చెల్లించే



విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని బృహత్ పల్లె ప్రకృతి వనాలలో మొక్కలు చనిపోతే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఏపీఓ లు, ఈసి లు తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సద్దాంహుస్సేన్



వేలేరు ఏప్రిల్ 10 సూర్య న్యూస్ : వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య జన్మదిన వేడుకల సందర్భంగా తన నివాసంలో కలిసి కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి స్విట్ లు తినిపించి బొకే అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమం లో వేలేర్ గ్రామ శాఖ యూత్ అద్యక్షులు ఇట్టబోయిన భరత్ మాజీ వార్డు మెంబర్ బైరి అనిల్ గుండు మహేందర్,శ్రీకాంత్ నరేష్ సలీంమాలిక్ పాల్గొన్నారు..

## పాఠశాలల మౌళిక వసతులు మెరుగుపరచాలి
### డోర్నకల్ ఎంపీడీవో శ్రీనివాసరావు



డోర్నకల్ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలల వసతులను మెరుగుపరచాలని డోర్నకల్ ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు,చైర్మన్ లతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పాఠశాలలకు మంచినీరు సౌకర్యంతో పాటు చిన్న చిన్న మైనర్ రిపేర్ లాంటి ఉంటే వెంటనే చేయాలని సూచించారు.బాలికల మరుగుదొడ్ల నిర్మాణం, మరియు గతంలో నిర్మించిన మరుగుదొడ్లను మరమ్మత్తులు చేయించాలని సూచించారు పాఠశాలలకు మంజూరైన నిధులను సక్రమంగా సద్వినియోగం చేయాలని తెలిపారు.డోర్నకల్ పిఆర్ ఏఈ సత్తార్ అలీ మాట్లాడుతు ప్రభుత్వం పాఠశాలలకు మంజూరు చేసిన నిధులను పాఠశాలల అభివృద్ధి,మౌళిక సదుపాయాల కల్పన, మంచినీటి సౌకర్యం,పరిశుభ్రత, మొదలైన అత్యవసర పనులకు వినియోగించుకోవాలని కోరారు.ఈ సమావేశంలో శంకర్ నాయక్, లక్ష్మణ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందచేసిన
### వేలేరు పూర్వ విద్యార్థులు 1988 -89 బ్యాచ్




వేలేరు ఏప్రిల్ 10 సూర్య న్యూస్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జె రవి కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రంను ప్రారంభించడం జరిగింది , ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ వేసవికాలం లో ఎండ తీవ్రత అధికంగా ఉండటం వలన ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రమును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ప్రయాణికులు ఎండలు తీవ్రంగా ఉన్నందున సమయానుకూలంగా ప్రయాణాలు చేయాలని కోరారు.. జడ్పీపిపిహెచ్ స్ వేలేరు 1988-89 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమ వంతు ప్రజలకు సేవ చెయాలనీ తృడనిచ్చయంతో ముందుకు వచ్చారు.ఆర్థిక సాయం చేసిన వారిలో దండ రేణుక,మాడిశెట్టి రమాదేవి,కే శోభ,ఎండి సాజిత్ ఫాతిమా,ప్రసూన,కాసం రాజిరెడ్డి,చీల రాజిరెడ్డి పులుగు అమరేందర్ రెడ్డిఎండి హఫీజ్ మంద రవీందర్ తూర్పు కనకయ్య యాంసాని సుధీర్ జిల్లెళ్ల నారాయణ చౌదరి సిద్దేశ్వర కళ్యాణ్గ్రామ పంచాయతీ కార్యదర్శి జె రవికుమార్ పాల్గొని చలివేంద్రం ని ప్రారంభించారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సూదిని చంద్రారెడ్డి బుధవారం గుండె పోటుతో మృతి చెందాడు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అతని స్వగృహానికి చేరుకొని మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామార్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, మాజీ ఎంపీటీసీ బిళ్ళ ఇంద్రసేనారెడ్డి, తొగరు చెన్నారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు నాయక్, కనకమల్లు, అంబాల రవి, సుమన్, నర్సయ్య, మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ప్రతిష్ఠ మహోత్సవానికి జంగా రాఘవరెడ్డిని ఆహ్వానించిన ముదిరాజ్ సంఘ చైర్మన్ ఇట్టబోయిన సంపత్



వేలేరు ఏప్రిల్ 10సూర్య న్యూస్ : పెద్దమ్మతల్లి పతిష్ఠా మహోత్సవానికి ఛస్టేఘణపూర్ ఏమ్మెల్యే కడియంశీహరి మరియు వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ ఆయిల్ గోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ఆహ్వానించిన ముదిరాజ్ సంఘ చైర్మన్ ఇట్టబోయిన సంపత్ తో పాటు ఈ ఆహ్వానంలో వేలేరు మండల యూత్ కాంగెస్ పార్టీ అద్యక్షులు సద్దాంహుస్సేన్ మాజీ వార్డు మెంబర్ బైరి అనిల్ మండల ముదిరాజ్ యూత్ అద్యక్షులు బొమ్మరపోయిన అనిల్, గామ ముదిరాజ్ యూత్ అద్యక్షులు శీకాంత్ సంఘం సభ్యులు ఇట్టబోయిన భరత్, గుండు మహేందర్ జెట్టి అరవింద్ పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, ఏప్రిల్ 10(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లి గ్రామంకు చెందిన శ్రీరాముల సత్యం వయస్సు 55 వృత్తి (సాకలి).గత నెల రోజుల క్రితం ఇంటి దగ్గర క్రింద పడి కాలు తొంటిలో విరింగింది.సత్యం ఆర్థిక పరిస్థితి తెలుకొని ముప్పనపల్లి సహాయనిధి అధ్యక్షులు అబ్బు సతీష్ దాతల సహాయంతో బుధవారం రోజున ఇంటికి వెళ్లి పరామర్శించి 8వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

## నూతన సంవత్సరంలో సమస్త మానవాళికి శుభం కలగాలి

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ : తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా అలంకార్లో ని గురుద్వార్లో మాజీ చీఫ్ విప్, బీఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం మధ్యాహ్నం వినయ్ భాస్కర్ అలంకార్లో పర్యటించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరంలో అన్ని కులాలు, మతాల వారికి, సమస్త మానవాళికి శుభం కలగాలని గురుద్వార్లో ప్రార్థన చేశారు. తెలంగాణ, భారత దేశం అన్ని మతాలకు నెలవని తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల్లో రాష్ట్ర మైనార్టీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, డివిజన్ అధ్యక్షులు సదాంత్, ఖలీల్, బీఆర్ఎస్ నాయకులు మాలకుమ్మరి పరుశురాములు, జగన్, అజిత్, గురుద్వార్ ప్రబంధ కమిటీ సభ్యులు హరిసింగ్, దీప్తి సింగ్, ఆజాద్ సింగ్, జిత్తు తదితరులు పాల్గొన్నారు.

## కెఆర్ నాగరాజు దంపతులకు శుభాకాంక్షల వెల్లువ



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 10, మెజర్ న్యూస్ : వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మల్లేశ్వరి దంపతుల వివాహ మహోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు హనుమకొండలోని ఆయన నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు.

# మట్టి కుండ నీటితో ప్రయోజనాలు

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 10 మెజర్ న్యూస్ సూర్య: వేసవి కాలం ప్రారంభం కావడంతో చాలా మంది ఫ్రిజ్లో నీటిని పెట్టి తాగుతుంటారు. కానీ ఇది మంచి పద్ధతి కాదు. అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. దానికి బదులుగా మట్టి కుండలో నీరు తాగండి. కొంతమంది తమ ఇళ్లలో మట్టి కుండలను కొనుగోలు చేసి అందులోని నీటిని తాగుతున్నారు. అయితే ఈ కుండలోని నీటిని తాగడం వల్ల వేడి, ఎండల నుంచి శరీరాన్ని సురక్షితంగా, చల్లగా ఉంచడమే కాకుండా శరీరానికి ఎన్నో లాభాలు చేకూరుతాయని మీకు తెలుసా? ఒకవేళ మీకు తెలియకపోతే తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకోండి.మట్టి కుండ నీటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరం గ్లూకోజ్ స్థాయిని నిర్వహిస్తుంది. అలాగే ఇది మన శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ వేసవిలో ఫ్రిజ్ వాటర్ కి బదులు మట్టి కుండలో నీరు తాగడం మంచిది.మట్టి కుండలోని నీటిని తాగడానికి చల్లగా, మంచి రుచిగా ఉంటుంది. ఈ వాటర్తో గ్యాస్ సమస్య కూడా తొలగిపోతుంది. ఇది కాకుండా ఈ నీరు రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. మట్టి కుండలో నీటిని ఉంచడం వల్ల అనేక వ్యాధులు నయమవుతాయనేది నిజమే. ముఖ్యంగా ఈ నీటిని తాగితే కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది. అంతే కాకుండా రక్తహీనత వంటి తీవ్ర వ్యాధుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. చర్మ సంబంధిత వ్యాధులకు ఈ నీరు అద్భుతమైన ఔషధం. ఈ మట్టి కుండ నీళ్లను తాగితే ముఖంపై వచ్చే మొటిమలు త్వరగా నయమై ముఖం కాంతివంతంగా మారుతుంది. ఇది కాకుండా మీకు ఐరన్ లోపం ఉంటే ఈ నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల త్వరగా నయమవుతుంది. కుండలోని నీరు చల్లగా అయ్యేందుకు దాని చుట్టు నీటిని చల్లుతూ ఉండండి. లేదంటే ఏదైనా గుడ్డను తీసుకుని కుండ చుట్టు కట్టి.. దానిని తడుపుతూ ఉండండి.

### ఫ్రిజ్లో నీటితో సమసస్యలు

ఫ్రిజ్లో ఉంచిన నీటిని ఎప్పుడూ తాగకండి. ఇది మీకు హాని చేస్తుంది. ఇది మీ గొంతు వాపు, బొంగురుపోయేలా చేస్తుంది. వేసవిలో ఫ్రిజ్ వాటర్ మంచిది



కాదు. ముఖ్యంగా బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారికి ఇది ప్రమాద కారకం. . చల్లటి నీరు తాగడం వల్ల రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో గొంతు నొప్పి, దగ్గు లేదా ఏదైనా ఇన్ఫెక్షన్ రావచ్చు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఫ్రిజ్ లో చల్లటి నీళ్లకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.గది ఉష్ణోగ్రతకు సమానమైన నీటిని తాగాలని నిపుణులు చెబుతున్నారు. లేదంటే మట్టి కుండలో నీరు తాగవచ్చు. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అనారోగ్యం బారిన పడకుండా చేస్తుంది. చల్లని నీటి వల్ల కలిగే సమస్యలు : గొంతు మంట, గొంతు ఇన్ఫెక్షన్, దగ్గు, జ్వరం, తలనొప్పి, మలబద్ధకం సమస్య, రోగనిరోధక శక్తి బలహీనపడటం జరుగుతుంది నిపుణులు చెబుతున్నారు.

# ప్రధాని మోదీ నేతృత్వంలో దేశంలో అవినీతి రహిత పాలన

### భారతదేశ కీర్తిని ప్రపంచ స్థాయిలో నిలిపిన ఘనత , ప్రధాని మోది

### వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్. సమక్షంలో భారీ చేరికలు

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్( 10): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ అయినవోలు మండల కేంద్రంలో సుడిగాలి పర్యటన నేపథ్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీ నుండి భారతీయ జనతా పార్టీలోకి నాయకులు కార్యకర్తలు చేరడం జరిగింది అవినీతి రహిత పాలనతో, భారతదేశ కీర్తిని ప్రపంచ స్థాయిలో నిలిపిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ దేనని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బుధవారం ఐనవోలు మండల పంతిని గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున బిజెపిలో చేరారు. పంతిని గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామ ఉప సర్పంచ్ దొంతి రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుస సురేష్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అమరేందర్ రావు తోపాటు సుమారు వందమంది కార్యకర్తలు బిజెపిలో చేరారు. కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ పట్ల రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, గౌరవనీయులు నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు. వరంగల్ పార్లమెంట్ నుంచి నరేంద్ర మోడీ ఆశీస్సులతో బిజెపి అభ్యర్థిగా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పనిచేసే అవకాశం కల్పించాలని వరంగల్ పార్లమెంట్ ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, కిసాన్ మోర్చా



రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, , అయినవోలు దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ జైపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.








# మల్హార్‌లో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**క్షేత్రస్థాయిలో మండల ప్రత్యేక అధికారి, గ్రిడ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో కలిసి పరిశీలన**

**వారం రోజుల్లో నీటి సమస్యకు పరిష్కారం**

మల్హార్ రావ్, ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని లంబాడీ తండా, అన్సాన్ పల్లి, నాచారం, రుద్రారం గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం మల్హార్ మండలంలో మంచినీటి సమస్య ఉన్న గ్రామాలలో పర్యటించి మంచినీటి సరఫరా ప్రక్రియను క్షేత్రస్థాయిలో మండల ప్రత్యేక అధికారి, గ్రిడ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిలో రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల మూలంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, తద్వారా మంచినీటి సమస్య ఏర్పడుతున్నట్లు తెలిపారు. మంచి నీటి సమస్యను వారం రోజుల్లో పూర్తిగా పరిష్కరిస్తామని పునరుద్ఘాటించారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో జియాలజిస్ట్ లు ద్వారా ప్రత్యేకంగా సర్వే నిర్వహించి భూగర్భ జలాల లభ్యతను పరిశీలించి, నూతన బోర్ వెల్స్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాను చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు.బోర్ వెల్స్ ఏర్పాటు చేసిన తర్వాత కూడా నీటి లభ్యత తక్కువగా ఉంటే సింగరేణి సంస్థ సహకారంతో ట్యాంకర్ల ద్వారా ప్రతి ఆవాసానికి నిరంతరాయంగా మంచినీటిని సరఫరా చేస్తామని ఆయన పేర్కొన్నారు.



మంచినీటి సమస్య ఉన్న గ్రామాలలో తక్షణ పరిష్కారానికి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణతో సమస్య సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అవరమైన మేరకు నీటి సరఫరాకు కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అవినాష్, తహసీల్దార్ రవికుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్యాం సుందర్,గ్రిడ్ డిఈ పరమేశ్వరి, అర్ డబ్ల్యూఎస్ ఏఈ హరిత, తదితరులు పాల్గొన్నారు.







## గోశాల గోమాతలకు ఎన్ఆర్ఐ దాన బస్తాల వితరణ

గణపురం ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు మండలంలోని బస్వరాజు పల్లి గ్రామానికి చెందిన మాసాడి సాయి పవన్ రావు ఎన్ఆర్ఐ జన్మదినాన్ని పురస్కరించుకొని అతని తల్లి కవిత బుధవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు నరేష్ తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన ఎన్ఆర్ఐ సాయి పవన్ రావుకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# కనీస మద్దతు ధరపై ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన**

**జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్**

జనగాం అర్బ న్, ఏప్రిల్ 10 ,మేజర్ న్యూస్: జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలంలోని నెల్లుట్ల, పటేల్ గూడెం, చీటూర్ ఐకేపీ కేంద్రాలు, కుందారం పీఏసీఎస్ లను బుధవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కనీస మద్దతు ధరపై ఏ గ్రేడ్ – రూ. 2203, కామన్ గ్రేడ్ – రూ.





2183 రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వివరించారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని అధికారులను ఆదేశించారు. వేయింగ్ మెషీన్లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. ధాన్యం నిల్వలకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓపీఎంఎస్ లో ధాన్యం వివరాలను రోజువారీగా నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీసీఎస్ఓ రోజా రాణి, సివిల్ సప్లైస్ డీఎం ప్రసాద్, డిటి సీఎస్ శ్రీనివాస్, ఏపీఎంఎస్ శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులతో మహిళలు, విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలి

## షీ టీం ఎస్ఐ సునంద

## షీ టీం ఆధ్వర్యంలో అవగాహన




మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 10,మేజర్ న్యూస్(సూర్య): అపరిచిత వ్యక్తులతో మహిళలు, విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఎస్సై సునంద సూచించారు.మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆదేశానూసరంగా అడిషనల్ ఎస్పీ సార్ చెన్నయ్య గారి ఆధ్వర్యంలో, కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోషీ టీం అవగాహన ప్రోగ్రాంను ఏ హెచ్ టి యూ యూనిట్ తో కలిసి సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమం నందు షీ టీం ఎస్సై సునంద అవగాహన కార్యక్రమంలో షీ టీం గురించి వివరించారు. విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అన్ నౌన్ లింకులను ప్రెస్ చేయవద్దని వివరించారు.ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని, ఆడవాళ్ళు



ఒంటరిగా ప్రయాణిస్తు న్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టి సేఫ్ అప్ ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలన్నారు.ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించు కొవలన్నారు.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలన్నారు.షీ టీం ను సంప్రదించడానికి క్యూ ఆర్ కోడ్ విధానాన్ని,ఫేస్ బుక్,ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, ఉపయోగించుకోవా లని, అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలిపారు.ఇంకా మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 140 మంది విద్యార్థినిలకు అవగాహన కల్పించడం ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం విష్ణువర్ధన్, ఉపాధ్యా యులుఉప్పలయ్య, శ్రీధర్ రెడ్డి.శ్రీనివాసరావు, శివరాణి మల్లారెడ్డి ,సతీష్ కుమార్ ,తిరుపతిసోమేశ్వర్,వనజ మొదలగు అధ్యాపక సిబ్బంది, షీ టీం ఎస్సై ఆనందం సిబ్బంది అరుణ పార్వతి,రమేష్, యూనిట్ ఉమెన్ పీసీ ఊర్మిళ పాల్గొన్నారు.

---

## జనం మెచ్చిన నాయకుడు, జయహో సంజీవన్న పాట సీడీ ఆవిష్కరణ



కేసముద్రం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ (సూర్య): ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కల్వల గ్రామ మాజీ సర్పంచ్ గంట సంజీవ రెడ్డి పై అభిమానంతో మండల కాంగ్రెస్ యూత్ నాయకులు భూక్య రాంచంద్రు నాయక్ సమర్పణలో రూపొందించిన జనం మెచ్చిన నాయకుడు, జయహో సంజీవన్న పాట సీడీని కల్వల గ్రామంలో ఆవిష్కరించినట్లు రాంచంద్రు నాయక్ తెలిపారు.గంట సంజీవరెడ్డి తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో చేసిన పనులను పాట రూపంలో తెలిపామని, గ్రామ, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులకు పెద్ద దిక్కుగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి కి అంత్యంత సన్నిహితు లుగా ఉన్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో డోర్నకల్ మండల కో ఆర్డినేటర్ నియామక మవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్న పాట సీడీ ఆవిష్కరణలో గంట సంజీవ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, కూరెళ్లి సతీష్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు భూక్య మల్సూర్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్,నాయకులు, మాజీ వార్డు సభ్యులు కొంతం శ్రీనివాస్, గంట రామ్మోహన్ రెడ్డి, గంట బాలకృష్ణ రెడ్డి, కొంతం సూర్యనారాయణ, చింతనూరి చిన్న వెంకన్న, పెద్దగాని రవి, పెరుమాండ్ల ఎల్లా గౌడ్, కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళీ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, కొంతం శరత్, గండి బబ్బీ, కొంతం అశోక్, బిఆర్ఎస్ నాయకులు మోడెం రవీందర్ గౌడ్, సింగంశెట్టి ఏకాంతం, డొనికేని నాగేశ్వర్, భూక్య లక్పతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---



## ఈసారి బిజెపి గెలిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి

## యువసేన అధ్యక్షులు భోగ అనిల్

ఇనుగుర్తి ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ ( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో చిన్న ముప్పారం గ్రామంలోని పెద్ద తండాలో మోడీ పదేళ్ల కాలంలో అభివృద్ధి చేసినటువంటి సంక్షేమ పథకాలను గురించి ఇంటింటా తిరిగి వివరిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ ని గెలిపించాలని యువసేన అధ్యక్షులు బిజెపి నాయకులు భోగ అనిల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు విద్యావేత్త మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ మహబూ బాద్ పార్లమెంట్ కేంద్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినాడు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ఎక్స్ప్రెస్ ట్రైన్స్ కు మహబూబాబాద్ లో హాల్టింగులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పార్లమెంట్ ఎన్నికలలో తప్పనిసరిగా బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ ని గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు సంగీ టైలర్ శ్రీనివాస్, బానోత్ సుధాకర్, బానోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

---



## రంజాన్ పండుగ సందర్భంగా కంకర బోర్డ్ ఈద్గాలో పనులను పరిశీలించిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి

మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్10,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు కంకర బోర్డ్ లోని ఈద్గాను నేడు సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్థానిక 22వ వార్డు కౌన్సిలర్ బి అజయ్ సారధి రెడ్డి ఈద్గా కమిటీ బాధ్యులు తో కలిసి పనులను పరిశీలించారు.. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత పాలకమండలి లో నాడు చొరవ చూపి ఇక్కడ ప్రధాన రోడ్డును ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. దర్గా అభివృద్ధికి కాంపౌండ్ వాల్ తదితర పనులకు మున్సిపాలిటీ పాలకమండలిపై ఎప్పటికప్పుడు అడుగుతూ పనులు అయ్యేలా చొరవ చూపమన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో అభివృద్ధి పరచడానికి తన వంతు కృషి చేస్తామని అజయ్ సారధి రెడ్డి తెలిపారు. పవిత్ర రంజాన్ సందర్భంగా రేపు ముస్లిం సోదరులు సంతోషంతో పండుగ జరుపుకోవాలని ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సలీం మాజీ కో ఆప్షన్ మెంబెర్ ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఇబ్రహీం యూసుఫ్ రంజాన్ సలీం, ఇన్సాఫ్ జిల్లా కన్వీనర్ ఎండి మహమూద్, పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న పాల్గొన్నారు.



# మాహే... రంజాన్...!



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నెలవంక దర్శనమిచ్చింది. ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) వేడుకలను నేడు గురువారం ఘనంగా జరుపుకొనున్నారు. బుధవారం రాత్రి నెలవంక దర్శనం కావడంతో ఇస్లాం సాంప్రదాయ లోగిళ్ళలో ఆనందం వెల్లివిరిసింది. నెలవంక పొడుపుతో ప్రారంభమైన ఉపవాస దీక్షలు... మళ్లీ నెలవంక దర్శనం ఇచ్చేవరకు అంతే (30 రోజులు) నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు బుధవారం సాయంత్రం నెలవంకను చూసి స్థానిక మసీదులలో తమ కఠోర ఉపవాస దీక్షలను విరమించుకున్నారు. ముస్లింలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగలలో రంజాన్ అతిపెద్ద పండుగ. మహమ్మద్ ప్రవక్త దేవదూతగా ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన సందర్భమే రంజాన్. దీన్ని ఆయన ఖురాన్ రూపంలో పవిత్రంగా అందజేశారని ఇస్లామీలు చెబుతారు. రంజాన్ సందర్భంగా ముస్లింలు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల కోసం ఇప్పటికే జిల్లాలోని నగరాలు, పట్టణాలు, మండలాలు, గ్రామాల్లోని ఈద్గాలు, మసీదులు ముస్తాబై సిద్ధంగా ఉన్నాయి. ఈ సందర్భంగా రంజాన్ పండుగ ప్రత్యేకత గురించి 'సూర్య' దినపత్రికలో ప్రత్యేక కథనం...

## పరమ పవిత్ర మాసం రంజాన్...

నింగికి నేలకు నిచ్చెన వేసే నెలవంక పొడుపుతో ప్రారంభమైన రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత ప్రీతిపాత్రమైంది. అత్తరు సువాసనలు, ఆత్మీయ ఆలింగనాలు, ఖీర్ సేమియాల తీయదనం, హర్రీస్, హాలీంల ఘాటుతనం, బిర్యానీ పలావుల గుమగుమల అపూర్వ సంగమమే రంజాన్. అత్యంత నిష్టతతో కటోర క్రమశిక్షణతో ఉపవాసాలు చేస్తూ పండుగ ముందు గడిచిన 30 రోజుల విశిష్ట మాసమే రంజాన్. ప్రతి ముస్లిం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే పరమ పవిత్ర మాసమే రంజాన్ గా చెప్పుకోవచ్చు. ఉపవాసాలు ఉన్న నెలరోజులపాటు ముస్లింల ఇళ్లలో పండుగ వాతావరణమే. 30 రోజుల పండుగను నిర్వహించుకునే ఏకైక మతస్థులు ముస్లిం సోదరి సోదరులు. పొద్దంతా ఉపవాసం ఉండి పొద్దు గడిచాక ఇంటిల్లిపాది ఒక చోటుకు చేరి బంతి భోజనాలు చేయడం మరువలేని అనుభూతి అని ముస్లిం పెద్దలు చెబుతున్నారు.





## ఈద్-ఉల్-ఫితర్...

30 రోజుల ఉపవాస దీక్షల ఉపసంహరణ ఈద్-ఉల్-ఫితర్. అల్లా దేవుడు చెప్పిన కఠోర పరీక్షలను ఎదుర్కొని నీతి, నియమాలను ఆచరిస్తూ నిండైన ఆత్మవిశ్వాసంతో హరి అరివిరిసిన ఆనందంతో జరుపుకునేదే ఈద్-ఉల్-ఫితర్ పర్వదినం. రంజాన్ పండుగ నాడు ఎంత పేదవారైనా కొత్త దుస్తులు ధరించి అత్తరు సుర్మాలు పులుముకుని ఈద్గాలలో, మసీదులలో జరిగే ప్రార్థనల్లో పాల్గొంటారు. అక్కడ మత పెద్దలు వినిపించే ఖుత్బాను భక్తిశ్రద్ధలతో విని జీవితం సుఖసంతోషాలతో గడిచేలా చూడమని తమ ఆరాధ్య దైవమైన అల్లాను నమాజ్ (ప్రార్థన) ద్వారా వేడుకుంటారు. నమాజ్ అనంతరం ఈద్ ముబారక్ అంటూ ఆత్మీయ ఆలింగనాలు చేసుకొని ఒకరినొకరు కలుసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. ఈ సందర్భంలోనే మాటలు మానుకున్నా ఒక్క అలింగనంతోనే దగ్గర అయిపోతారు. కుల, మత, భేదం లేకుండా స్నేహితులను తమ ఇళ్ళలోకి ఆహ్వానించి సేమియా పాయసంను వడ్డించి బిర్యానీ గుమగుమలను రుచి చూపిస్తారు.

## ఉపవాస దీక్షలు ఎందుకంటే

ఈ రంజాన్ మాసంలో దీక్షలు పాటించి మనస్ఫూర్తిగా ప్రార్థనలు చేసిన వారి కోరికలను అల్లా తీరుస్తాడని ముస్లింల ప్రగాఢ విశ్వాసం. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలను నియమ నిష్ఠలతో మూడు భాగాలుగా విభజించి వాటికి ప్రాధాన్యత కల్పించారు. మొదటి పది రోజుల్లో దీక్షలు పాటిస్తే అల్లా కరుణ వర్షాన్ని కురిపిస్తాడని, 10 నుండి 20 రోజుల దీక్షలు పాటిస్తే చేసిన పాపాలను హరిస్తాడని, మిగిలిన 10 రోజుల దీక్షలను పూర్తి చేస్తే నరకం నుంచి ఉపసంహరణ లభిస్తుందని ముస్లింలు భావిస్తారు. ఈ దీక్షలో 27వ రోజు రాత్రి షబే ఖదర్ పేరిట మసీదుల్లో జరిగే ప్రత్యేక ప్రార్థనకు ఒక ప్రత్యేకత ఉంటుంది.

## రోజా (ఉపవాసం) ప్రత్యేకత

రంజాన్ లో ప్రతి ముస్లిం తప్పనిసరిగా రోజా (ఉపవాసం) పాటిస్తారు. సూర్యోదయం కంటే ముందు వేకువ జామున 3 గంటల నుంచి 5 గంటల లోపు సహార్ పేరిట భోజనాలు పూర్తి చేస్తారు. సాయంత్రం సూర్యాస్తమయం వరకు నిష్టగా ఉపవాసం ఉంటారు. ఫజర్, జొహార్, అసర్, మగ్రిబ్, ఇషా.. ఇలా ఐదుసార్లు నమాజ్ చదవడంతో పాటు అల్లాను ప్రసన్నం చేసేందుకు ఖురాన్ పటనం చేస్తారు. తరావి పేరిట 26 రోజులపాటు ఖురాన్ లోని సూక్తులను నేర్చుకున్న హాఫీజ్ (మత గురువు) నమాజ్ లో చదువుతారు. సూర్యాస్తమయం సమయంలో సాయంత్రం మగ్రిబ్ నమాజ్ కంటే ముందు ఇఫ్తార్ ను చేసి ఉపవాస దీక్షను విరమిస్తారు. రంజాన్ ఉపవాసంను విధిగా పాటించాలన్న దయామయుడైన అల్లా కొన్ని మినహాయింపులను ప్రసాదించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, బాటసారులు, వ్యాధిగ్రస్తులు, గర్భవతులు, బాలింతలు, మతిస్థిమితం లేని వారికి మినహాయింపు ఇవ్వడం విశేషం.

**జకాత్...** జకాత్ అంటే దానధర్మాలు చేయడం. ఇస్లాం మతాన్ని ఆచరించే ప్రతి వ్యక్తి తన వార్షిక ఆదాయంలో 2.5 శాతం దీనులకు, పేదలకు, ఆపదలో ఉన్న వాళ్లకు ఖర్చు చేయాలి. ఈ జకాత్ ను గనుక రంజాన్ మాసంలో చేసినట్లయితే 70 శాతం అధిక పుణ్యం లభిస్తుందని ముస్లింల ప్రగాఢ విశ్వాసం. ఒకప్పుడు జకాత్ అనేది ఆహారం, దుస్తుల రూపంలో ఉన్న ఇప్పుడు నగదును కూడా జకాత్ రూపంలో ఇస్తూ పేదవాళ్లను ఆదుకుంటున్నారు. జకాత్ ఇవ్వడానికి ధనవంతులే కానవసరం లేదు. చిల్లి గవ్వ చేతిలో లేకున్నా సాటి మనిషిని చిరునవ్వుతో పలకరించిన జకాతే అవుతుందని ముస్లిం మత పెద్దలు చెబుతున్నారు.

## జకాత్‌కు అర్హతలు ఇవే

జకాత్ ను ఎవరు పడితే వారు తీసుకోకూడదు. తీసుకోరు కూడా. అలాగని ఎవరికి పడితే వారికి జకాత్ ఇవ్వరు. అర్హులను గుర్తించి దీనిని చెల్లిస్తారు. మరి ఇంతకీ హక్కుదారులు ఎవరంటే.. పేదలు, నిరుపేదలు, అనాథలు, వితంతువులు, ఫకీర్లు, బాటసారులు, మదర్సాలు, దైవ మార్గంలో ఉన్నవారు, పేద ఆడపిల్లల వివాహం కోసం, తిండి లేక ఆకలితో అలమటించే వాళ్ళు, జైలు శిక్ష అనుభవించే ఖైదీని విడిపించడం కోసం చేసే ప్రయత్నం.

జకాత్‌కు అనర్హులు

జకాత్ ఇచ్చేవాళ్ళు ఎవరైనా కావచ్చు. తమ రక్త సంబంధీకులకు వీటిని చెల్లించకూడదు. అంటే కొడుకులు, కూతుళ్లు, తల్లిదండ్రులు, అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్య, మనుమలు, మనమరాళ్లు అనర్హులు. బంధువుల్లో ఎవరైనా అర్హులు ఉంటే జకాత్ ఇవ్వచ్చు. అక్రమ పద్ధతుల్లో సంపాదించిన సొమ్ముతో చేసే జకాత్ పరిగణలోకి రాదు.

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు వెంటనే ప్రకటించాలి

### మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విదంగా జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టేందుకు వెంటనే జీఓ జారీ చేయాలని మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన విదంగా అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు.

గత ఆరు నెలలుగా తాటి చెట్ల పైనుంచి పడి గాయపడిన గీత కార్మికులకు హాస్పిటల్ ఖర్చులు, చనిపోయిన వారికి దహన ఖర్చులు, ఎక్స్ గ్రేషియా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు.కల్లు గీత కార్పొరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్, పూర్తి కమిటీ తో పాటు నిర్వహన కోసం బడ్జెట్ కేటాయించలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి అధికారికంగా నిర్వహిస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వర్ధంతిని పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని, గీత కార్మికులకు సేఫ్టీ మోకులు, మొపేడ్లు, పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

**చెన్నారావుపేట మండల మోకు దెబ్బ కన్వీనర్‌గా గొడిశాల మల్లయ్య గౌడ్..**

చెన్నారావుపేట మండల గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ కన్వీనర్ గా మండల కేంద్రానికి చెందిన గొడిశాల మల్లయ్య గౌడ్ ను నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కమిటీ సమావేశంలో రమేష్ గౌడ్ మోకుదెబ్బ కండువాను కప్పారు. వారం రోజుల్లో నూతన మండల కమిటీ సమావేశం నిర్వహించి పూర్తి స్థాయి కమిటీ ఎన్నికను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు సొల్తీ సారయ్య గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగె మల్లేశం గౌడ్, కార్యదర్శి కొండి రాము గౌడ్, మేరుగు గంగాదర్ గౌడ్, గండి గిరి గౌడ్, సొల్తీ పెద్ద సాంబయ్యగౌడ్, మంద కుమార స్వామి గౌడ్, సొల్తీ చిన్న సాంబయ్య గౌడ్, గందు రాము గౌడ్, సొల్తీ మధు గౌడ్, సొల్తీ అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెలకు మేతగా వరి పంట...!



## సాగునీరు అందక ఎండుతున్న వరి పంటలు

## ఆందోళనలో అన్నదాతలు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): సాగునీరు అందకపోవడంతో రైతులు వేసుకున్న వరి పంటలు ఎండిపోతున్నాయి. చెన్నారావుపేట గ్రామంలో కోపాకుల చెరువు ఆయకట్టు కింద రైతులు వందల ఎకరాల్లో వరి పంటలను వేసి సాగు చేశారు. కాని వరి పంటలకు కోపాకుల చెరువు నీరు, ఎత్తిపోతల పథకం లిప్ట్ పనిచేయకపోవడంతో సాగునీరు అందక వేల రూపాయల పెట్టుబడులు పెట్టి రైతులు పండించిన పంటలు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు తమ కళ్లెదుటే వేల రూపాయల పెట్టుబడులు పెట్టి పండించిన వరి పంటలు ఎండిపోతుంటే చూడలేక లబోదిబోమంటున్నారు. చెన్నారావుపేట బతుకమ్మ మోరి సమీపంలో చెన్నారావుపేట గ్రామానికి చెందిన గుంటి బిక్షపతి తనకున్న 30 గుంటల్లో వరి పంటను వేసి సాగు చేశాడు. సాగునీరు అందకపోవడంతో వరి పంట మొత్తం ఎండిపోయింది. ఎండిపోయిన వరి పంటను బుధవారం గొర్రెలు మేస్తుండగా 'సూర్య మేజర్ న్యూస్' క్లిక్ మనిపించింది.



